## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.07-10-2017 శనివారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 04-10-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/294 - ది.06-09-2017 బుధవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/295 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **వివిధ షాపింగ్ కాంపెక్సులు, మార్కెట్ల నందలి ఖాళీ షాపులను** లీజు కేటాయించుట కొరకు టెండరు నోటీసులు దినపత్రికల యందు ప్రచురించి టెండర్లను ఆహ్వానించి, టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా సదరు షాపులను ప్రాధమికముగా 3 సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుట జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థలో షాపులకు, ప్రాంగణములకు ప్రస్తుతము టెండరు-కమ్-బహిరంగ వేలము గుడ్‌విల్‌పై నిర్వహించి, స్థిరమైన నెలసరి అద్దె వసూలు చేయుట జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ ఖాళీ షాపుల లీజు కేటాయింపు కొరకు ప్రభుత్వము వారు జారీచేసిన ఉత్తర్వులు G.O.Ms.No.56 MA & UD Department, dt.05-02-2011 ననుసరించి టెండరు-కమ్-బహిరంగ వేలమును కనీస నెలసరి అద్దెపై నిర్వహించి అద్దెను ఖరారు చేసి, 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసి లీజు కేటాయించబడును. సదరు లీజులలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము లీజుదారుల నుండి గుడ్‌విల్ వసూలు చేయబడదు.

విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ కాంప్లెక్సులలో 24 షాపులకు అనేక పర్యాయములు G.O.Ms.No.56 MA & UD Department, dt.05-02-2011 ప్రకారము 12 నెలల అద్దెను గుడ్‌విల్‌గా పరిగణించి సదరు గుడ్‌విల్‌పై టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించిననూ, సదరు షాపులు లీజుకు తీసుకొనుటకు టెండరుదారులు సదరు టెండర్లలో పాల్గొనలేదు. దీని వలన నగరపాలక సంస్థ ఆదాయమును కోల్పోవలసివస్తుంది.

పై వివరణ దృష్ట్యా, G.O.Ms.No.56 MA & UD Department, dt.05-02-2011 ననుసరించి గుడ్‌విల్ తీసుకొనకుండా, సదరు G.O.లోని అంశముల ప్రకారము కనీస నెలసరి అద్దె (Upset Price) ను నిర్ణయించి 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకొను పద్ధతిన జాబితాలో జతపరచబడిన షాపులకు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించి లీజు కేటాయింపు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-131003/2017 -- E.No.171235)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.270, తేది: 06-09-2017 నందు వాయిదా వేయడమైనది)

3/296- విజయవాడ నగర పరిధిలోని **12వ డివిజన్** నందు గల నగరపాలక సంస్థకు చెందిన **బొబ్బా వెంకటేశ్వర రావు (B.V.R.) కాంప్లెక్సు** నందు 171 చ.అ.ల విస్తీర్ణము గల **షాపు నెం.3, 4 & 5** లను మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.06-08-2017 గల టెండరు నోటీసును జారీచేసి, ది.07-08-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.24-08-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

బొబ్బా వెంకటేశ్వర రావు (B.V.R.) కాంప్లెక్సు నందలి షాపు నెం.3, 4 & 5లకు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడిన వాటి వివరములు ఈ క్రింద తెలియచేయబడిన పట్టిక నందు వివరించటమైనది.

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 3 | **శేషం రేవతి** | 2,71,000 | 2,72,000 | **5,05,000** | 67,750 | 5,230 | హెచ్చు టెండరుదారురాలు |
| 2 | | తుమ్మల సూర్యకళ | | 3,20,000 | 5,00,000 | | | |
| 3 | | ములకులూరి శ్రీనివాసరావు | | 3,20,994 | --- | | | |
| 4 | 4 | **తుమ్మల రాజశేఖర రావు** | 2,71,000 | 2,75,000 | **4,50,000** | 67,750 | 5,230 | హెచ్చు టెండరుదారుడు |
| 5 | | శేషం శ్రీనివాసరావు | | 2,76,000 | 4,45,000 | | | |
| 6 | 5 | **బడుగు వెంకటేశ్వర్లు** | 2,71,000 | 3,00,000 | **3,00,000** | 68,000 | 5,230 | హెచ్చు టెండరుదారుడు |
| 7 | | తుమ్మల రాజశేఖర రావు | | 2,75,000 | 2,95,000 | 67,750 | | |

సదరు టెండరు ప్రక్రియలో షాపు నెం.3నకు శ్రీమతి శేషం రేవతి గారు, షాపు నెం.4నకు శ్రీ తుమ్మల రాజశేఖర రావు గారు మరియు షాపు నెం.5నకు శ్రీ బడుగు వెంకటేశ్వర్లు గారు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసినందున వారి టెండర్లను ఆమోదిస్తూ, వారి పేరున పైన తెలిపిన బొబ్బా వెంకటేశ్వర రావు (B.V.R.) కాంప్లెక్సు నందలి షాపు నెం.3, 4 & 5 లకు లీజుదారులుగా గుర్తించవచ్చును.

కావున, సదరు టెండరుదారులు బ్యాలెన్సు గుడ్‌విల్, 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించిన తదుపరి బొబ్బా వెంకటేశ్వర రావు (B.V.R.) కాంప్లెక్సు నందలి షాపు నెం.3, 4 & 5 లను హెచ్చుటెండరుదారులకు నెలసరి అద్దె రూ.5,230/-లు మరియు అమలులో గల గూడ్స్ & సర్వీస్ టాక్సు (GST @ 18%)తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-126139/2016)

4/297- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు** నందు 161 చదరపు అడుగుల విస్తీర్ణము గల 16 షాపులను నూతనముగా నిర్మించటమైనది. జనరల్ కేటగిరి షాపులకు నెలసరి అద్దె రూ.1,000/-లుగా నిర్ణయించి మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.06-08-2017 గల టెండరు నోటీసును జారీచేసి, ది.07-08-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.24-08-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1, 3, 4 & 5లకు మాత్రమే టెండర్లు దాఖలు చేయగా, టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడినది, సదరు షాపులకు దాఖలు చేయబడిన టెండరు వివరములు ఈ క్రింది తెలియచేయబడిన పట్టిక నందు తెలియజేయటమైనది.

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 1 | వల్లూరు కిరణ్ బాబు | 2,46,974 | **2,50,250** | -- | 61,745 |
| 2 | 3 | వాసిరెడ్డి శ్రీధర్ | 2,46,974 | **2,50,011** | -- | 61,745 |
| 3 | 4 | వాసిరెడ్డి శ్రీధర్ | 2,46,974 | **2,51,001** | -- | 61,745 |
| 4 | 5 | కుప్పిల మృదుల | 2,46,974 | **2,95,000** | -- | 61,745 |

సదరు టెండరు ప్రక్రియలో షాపు నెం.1నకు శ్రీ వల్లూరు కిరణ్ బాబు గారు, షాపు నెం.3, 4లకు శ్రీ వాసిరెడ్డి శ్రీధర్ గారు మరియు షాపు నెం.5నకు శ్రీమతి కుప్పిల మృదుల గారు గుడ్‌విల్ కోట్ చేసినందున జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1, 3, 4 & 5లకు పైన తెలిపిన వారి పేర్లున టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌ను వసూలు చేసిన తదుపరి జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1, 3, 4 & 5 లకు నెలసరి అద్దె రూ.1,000/-లు మరియు అమలులో ఉన్న GST తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-136204/2017)

5/298- విజయవాడ నగరపాలక సంస్థ, **28వ డివిజన్‌లోని ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్,** హెచ్.బి.కాలనీ, భవానీపురంను పోలీస్ స్టేషన్ ఏర్పాటు కొరకు నెలకు అద్దె రూ.10,850/-లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై ది.14-02-2014 నుండి ది.13-02-2017 వరకు 3 సంవత్సరములకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.46/1645, ది.28-02-2014 ద్వారా లీజుకు కేటాయించటమైనది.

ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్ లీజుకాలము ముగిసినందున మరియొక 3 సంవత్సరములు అనగా 2017 నుండి 2020 సంవత్సరము వరకు లీజును పొడిగించవలసినదిగా పోలీస్ కమీషనరు, విజయవాడ సిటీ వారు లేఖ C.No.692, 693/B7/2014, dt.08-08-2017 ద్వారా కోరినారు.

G.O.Ms.No.37 Finance Department, dt.07-03-2016 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల స్థలములు, భవనములపై అద్దెలను ఒక చదరపు అడుగునకు రూ.15 లుగా ప్రభుత్వము వారు నిర్ణయించినారు.

ఆ ప్రకారము, సదరు భవనము యొక్క విస్తీర్ణము 1,550 చదరపు అడుగుల ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాల్‌ను భవానీపురం పోలీస్ స్టేషన్‌గా వినియోగించుకొనుచున్నందున, ఒక చదరపు అడుగునకు అద్దె రూ.15/-లు చొప్పున లెక్కించగా **నెల అద్దె రూ.23,250/-లు** మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సు / GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై **ది.14-02-2017 నుండి ది.13-02-2020** వరకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు భవానీపురం పోలీస్ స్టేషన్ వారి లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N4-107054/2013)

6/299- విజయవాడ నగరపాలక సంస్థ, **52వ డివిజన్‌లోని న్యూ రాజరాజేశ్వరి పేట కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్,** సింగ్‌నగర్‌ను పోలీస్ స్టేషన్ ఏర్పాటు కొరకు నెలకు అద్దె రూ.7,395/-లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై ది.24-01-2014 నుండి ది.23-01-2017 వరకు 3 సంవత్సరముల కాలమునకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.47/1597, ది.23-01-2014 ద్వారా లీజుకు కేటాయించటమైనది.

న్యూ రాజరాజేశ్వరి పేట కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్ లీజుకాలము ముగిసినందున మరియొక 3 సంవత్సరములు అనగా 2017 నుండి 2020 సంవత్సరము వరకు లీజు పొడిగించవలసినదిగా పోలీస్ కమీషనరు, విజయవాడ సిటీ వారు లేఖ C.No.692, 693/B7/2014, dt.08-08-2017 ద్వారా కోరినారు.

G.O.Ms.No.37 Finance Department, dt.07-03-2016 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల స్థలములు, భవనములపై అద్దెలను ఒక చదరపు అడుగునకు రూ.15 లుగా ప్రభుత్వము వారు నిర్ణయించినారు.

ఆ ప్రకారము, సదరు భవనము యొక్క విస్తీర్ణము 2,214 చదరపు అడుగులు గల న్యూ రాజరాజేశ్వరి పేట కమ్యూనిటీ హాల్‌ను పోలీస్ స్టేషన్‌గా వినియోగించుకొనుచున్నందున, ఒక చదరపు అడుగునకు అద్దె రూ.15 లు చొప్పున లెక్కించగా **నెల అద్దె రూ.33,210/-** మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సు / GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై **ది.24-01-2017 నుండి ది.23-01-2020** వరకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు న్యూ రాజరాజేశ్వరి పేట పోలీసు స్టేషన్ పేరున లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N4-134608/2010)

7/300- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్న 32 మంది ఎయిర్‌టెక్, జె.సి.బి. ప్రొక్లైనర్, బాబ్ కాట్ ఆపరేటర్లు మరియు హెల్పర్లు యొక్క కాలపరిమితి ది.30-11-2017వ తేదీ నాటికి ముగియుచున్నది. కావున, అధికారుల యొక్క ఆదేశముల మేరకు ఈ 32 మంది సిబ్బందికి మరొక్క 4 నెలల కాలంపాటు వినియోగించుకొనుటకు అనగా ది.01-12-2017 నుండి ది.31-03-2018వ తేదీ వరకు

వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధంగా పొందుపరచబడినది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-12-2017 నుండి ది.31-03-2018 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | ఆపరేటర్లు (24) | 24 x 121 రోజులు = 2904 పని దినములు | 535 రోజునకు | 15,53,640.00 |
| 2 | హెల్పర్లు (8) | 8 x 4 నెలలు = 32 పని నెలలు | 11000 ఒక నెలకు | 3,52,000.00 |
| | | | | 19,05,640.00 |
| Add: ESI @ 4.75% | | | | 90,517.90 |
| Add: Provident Fund @ 13.36% | | | | 2,54,593.50 |
| మొత్తము: | | | | 22,50,751.40 |
| **(లేక) మొత్తము:** | | | | **22,51,000.00** |

కావున, పైన పేర్కొనబడిన విధముగా ది.01-12-2017 నుండి ది.31-03-2018 వరకు వెహికల్ డిపో 32 మంది ఎయిర్ టెక్, జె.సి.బి. ప్రొక్లైనర్, బాబ్ కాట్ ఆపరేటర్లు మరియు హెల్పర్లు నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు అంచనాలు తయారు చేయగా సుమారుగా రూ.22.51 లక్షల వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.22.51 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V2-136996/2017)

8/301- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు 14 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 7 మంది క్లీనర్లు కావలసినదిగా CMOH గారు వారి యొక్క UO Note ద్వారా తెలియపరిచినారు. సదరు CMOH గారి UO Note ప్రకారంగా 14 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 7 మంది క్లీనర్లు 6 నెలలపాటు అనగా ది.01-10-2017 నుండి ది.31-03-2018 వరకు వినియోగించుకొనుటకు రూ.20.81 లక్షల అంచనాలు తయారు చేయటమైనది. ఆ అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | రోజునకు / నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు (14) | 14 x 182 రోజులు = 200 పని దినములు | 510.00 | 12,99,480.00 |
| 2 | క్లీనర్లు (7) | 7 x 6 నెలలు = 42 పని నెలలు ది.01-10-2017 నుండి ది.31-03-2018 వరకు | 11,000.00 | 4,62,000.00 |
| | | | | 17,61,480.00 |
| Add: ESI @ 4.75% | | | | 83,670.30 |
| Add: Provident Fund @ 13.61% | | | | 2,35,333.73 |
| మొత్తము: | | | | 20,80,484.03 |
| **(లేక) మొత్తము:** | | | | **20,81,000.00** |

కావున, పైన పేర్కొనబడిన విధముగా 14 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 7 మంది క్లీనర్లు 6 నెలలపాటు వారి సేవలను వినియోగించుటకు అగు అంచనాలను రూ.20.81 లక్షలతో పరిపాలన ఆమోదము కొరకు సదరు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.V2-150137/2017)

9/302- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖ ద్వారా నిర్వహించుచున్న అన్ని పార్కుల యందు ప్రతి రోజు చెత్త తొలగించుట, అభివృద్ధి నిర్వహణ నిమిత్తం 4 బ్యాటరీ వాహనములను ఏర్పాటు చేయుట జరిగినది. ప్రతి వాహనమునకు ఇద్దరు చొప్పున వర్కర్లను కేటాయించుట జరిగినది.

సదరు వర్కర్లకు డ్వాక్రా వర్కర్లకు చెల్లించిన విధముగా నెలకు రూ.11,000/-ల చొప్పున చెల్లించు విధముగా 4 నెలల కాలమునకు వర్కర్లను సప్లయి చేయవలసినదిగా బంగారు తల్లి మదర్ థెరిస్సా సొసైటీ వారికి నామినేషన్ విధానములో వర్కు కేటాయించడమైనది. వారు ది.21-08-2017 నుండి వర్కర్లను సరఫరా చేయుచున్నారు.

నగరపాలక సంస్థ ప్రయోగాత్మకంగా చేపట్టిన మొబైల్ పార్కు మెయింటెనెన్స్‌నకుగాను ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను, అందులకు అగు ఖర్చు 4 నెలలకు రూ.3,52,000/-లు, ESI రూ.16,720/-లు, EPF రూ.47,027/-లు వెరశి రూ.4,15,747/-లను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-148178/16)

10/303- శ్రీ యస్.రాజేశ్వరరావు, రిటైర్డ్ ఎలక్ట్రీషియన్ (PPO No.3031) వారు తన అర్జీ నందు తను ది.04-05-2017 నుండి ది.05-05-2017 వరకు "Left Eye Cataract" ట్రీట్‌మెంటు నిమిత్తము చైతన్య ఐ హాస్పటల్స్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.23,000/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.898/MR/G6II/17, dt.17-06-2017 నందు శ్రీ యస్.రాజేశ్వరరావు, రిటైర్డు ఎలక్ట్రీషియన్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) Dept., dt.15-03-2005ను అనుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ యస్.రాజేశ్వరరావు, రిటైర్డు ఎలక్ట్రీషియన్, PPO No.3031, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-119257/2017 -- E.No.159973/2017)

11/304- శ్రీ టి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డ్రైవర్ (PPO No.2346) గారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి టి.వెంకట రమణకు ది.27-04-2017 నుండి ది.29-04-2017 వరకు, "Antherosclerotic Heart Disease, Unstable Angina, Norma LV Systolic Function , S/p Coronary Angiogram" నిమిత్తం డాక్టర్ రమేష్ కార్డియాక్ మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించినట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,42,914/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ No.APMR08242 Dr.NTRVST/EHS/2017, dt.01-09-2017 నందు శ్రీ టి. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డ్రైవర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి, వారి భార్య వైద్యము నిమిత్తము చెల్లించదగు మొత్తము రూ.1,05,225/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms. No.74, HM & FW (K1) డిపార్టుమెంటు, dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.1,05,225/-లను (ఒక లక్ష ఐదు వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటుగా శ్రీ టి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డ్రైవర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను, అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-117575/2017 -- E.No.157966)

12/305- శ్రీ పి.వి.కె. భాస్కర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు ది.18-03-2017న గల అర్జీ నందు తనకు "Acute Pancreatitis (ICD Code K85)" చికిత్స నిమిత్తం డాక్టర్ రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ నందు ది.01-02-2017 నుండి ది.06-02-2017 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,22,851/-లను రీఇంబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం ఇంజనీర్-ఇన్-చీఫ్, పబ్లిక్ హెల్త్, తాడేపల్లి, గుంటూరు వారికి పంపుట జరిగినది. అందుపై ఇంజనీర్-ఇన్-చీఫ్, పబ్లిక్ హెల్త్, తాడేపల్లి, గుంటూరు వారు, వారి ఉత్తర్వుల నెం.1313/CS5/MR/15-16, Dt.03-07-2017 నందు ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు, వారి యొక్క లేఖ నెం.APMRRO4626, Dr.NTR/EHS/2017, dt.03-06-2017 నందు శ్రీ పి.వి.కె. భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారికి వైద్య ఖర్చుల క్రింద రూ.1,00,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసిన లేఖతో పంపుతూ కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ పి.వి.కె. భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి వారి వైద్య ఖర్చుల నిమిత్తము రూ.1,00,000/-లను చెల్లించవలసినదిగా కోరియున్నారు.

కావున, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి.వి.కె. భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

గారికి చెల్లించుటకుగాను, స్థాయీ సంఘం వారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-110485/2017 -- E.No.150399)

13/306- G.O.Ms.No.191 MA&UD (D1 Department) తేది.31-08-2015 ప్రకారం ది.30-06-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీమతి జె.పద్మావతి, జూనియర్ అసిస్టెంటు, కోడ్ నెం.3644 గారికి, గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య.51, తేది.08-05-2015 గల 2015 PRC ప్రాతిపదికగా, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004537/SP/P-2/2016-17, తేది.31-08-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు, సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,64,643/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున, పింఛనుదారు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.16-06-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.17-06-2022 నుండి నెలకు రూ.11,748/-లు చొప్పున శ్రీమతి జె.పద్మావతి, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారి భర్త అయిన శ్రీ కె.కన్నయ్యా గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.
4) **<u>గతములో</u>** శ్రీమతి జె.పద్మావతి, జూనియర్ అసిస్టెంటు గారు ది.30-06-2015న అప్పటికి అమలులో ఉన్న 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004537/SP/P-2/2015-16, dt.14-09-2015 నందు చెల్లించదగు పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయు నిమిత్తము సిఫార్సు చేసినారు.
5) సదరు సిఫార్సు ఈ కార్యాలయమునకు చేరునప్పటికే అనగా ది.29-09-2015 నాటికే ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-08-2015న విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరి ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వయోపరిమితికి పెంపుదల చేసిన కారణముగా శ్రీమతి జె.పద్మావతి గారు తిరిగి విధులలోనికి అనుమతించబడినారు.
   **<u>వారికి ఏ విధమైన పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయబడలేదు.</u>**
6) ఆ తదుపరి ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన Memo NO.146561/D1/2016, తేది.04-07-2016 ప్రకారం 58 సంవత్సరాల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి ది.31-08-2015 వరకు గల పీరియడుకు, వారికి అర్హత గల శలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.7059/1/2017, తేది.11-01-2017.
7) ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏక కాలంలో ఒకే వ్యక్తికి ఒకే పదవికి సంబంధించి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను రెండింటినీ చెల్లించబడవు. ఇందు ఏదో ఒకటి మాత్రమే చెల్లించబడును.

8) కావున, పై తెలిపిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరియు శ్రీమతి జె.పద్మావతి, జూనియర్ అసిస్టెంట్ గారు ది.27-07-2017న సమర్పించిన స్వయం ధృవీకరణ పత్రముల ప్రకారం వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భముగా ఏ విధమైన పదవీ విరమణ పింఛను లాభములు చెల్లించబడని కారణముగా 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భముగా మంజూరు చేయబడు పదవీ విరమణ పింఛను లాభములను పూర్తిగా మంజూరు చెయ్యవచ్చును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి జె.పద్మావతి, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-118113/2017 -- E.No.158499/2017)

14/307- G.O.Ms.No.191 MA&UD (D1 Department) తేది.31-08-2015 ప్రకారం ది.30-04-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ వి.జయరాముడు, రికార్డు అసిస్టెంటు, కోడ్ నెం.4382 గారికి, గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య.51, తేది.08-05-2015 గల 2015 PRC ప్రాతిపదికగా, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004475/SP/P-2/2016-17, తేది.31-08-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు, సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,942/-లు చొప్పున ది.01-05-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,61,618/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.16,942/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.30-04-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.01-05-2022 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున శ్రీ వి.జయరాముడు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు గారి భార్య అయిన శ్రీమతి వి.రమణ గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.
4) **గతములో** శ్రీ వి.జయరాముడు, రికార్డు అసిస్టెంటు గారు ది.30-04-2015న అప్పటికి అమలులో ఉన్న 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరం జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004475/SP/P-2/2015-16, dt.25-05-2015 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.19/112, తేది.04-07-2015ల ప్రకారం నెలవారీ పింఛను జూలై-2015 నుండి ఆగష్టు-2015 వరకు 2 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము **రూ.28,672/-లు** మాత్రమే. **మరి ఏ ఇతర పింఛను లాభములను అనగా గ్రాట్యూటీ వగైరాలను చెల్లించబడలేదు.**
5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-08-2015గా గల ఉత్తర్వుల నందు విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరి ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని, 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వయోపరిమితికి పెంపుదల చేసిన కారణముగా శ్రీ వి.జయరాముడు, రికార్డు అసిస్టెంటు గారు ది.01-09-2015న తిరిగి విధులలోనికి Rc.C24-141684 / 2015, తేది.22-09-2015 గా గల

ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. వారికి, 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.

6) ఆ తదుపరి ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన Memo No.146561/D1/2016, తేది.04-07-2016 ప్రకారం 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి ది.31-08-2015 వరకు గల పీరియడుకు, వారికి అర్హత గల శలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.6861/1/2017, తేది.05-01-2017.

7) కావున, **ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏక కాలంలో ఒకే వ్యక్తికి ఒకే పదవికి సంబంధించి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను రెండింటినీ చెల్లించబడవు. ఇందు ఏదో ఒకటి మాత్రమే చెల్లించబడును.**

8) కావున, పై తెలిపిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరియు శ్రీ వి.జయరాముడు, రికార్డు అసిస్టెంట్ గారు ది.23-06-2017న సమర్పించిన స్వయం ధృవీకరణ పత్రముల ప్రకారం వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భములో మంజూరు చేయబడి జూలై-2015 నుండి ఆగష్టు-2015 వరకు 2 (రెండు) నెలలకు వారికి చెల్లించబడిన పింఛను మొత్తము రూ.28,672/-లు మాత్రమేను, 60 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భముగా మంజూరు చేయబడు లాభముల నుండి మినహాయింపు చెయ్యబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ వి.జయరాముడు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.C11-115229/2017 -- E.No.155786/2017)

15/308- G.O.Ms.No.191 MA&UD (D1 Department), తేది.31-08-2015 ప్రకారం ది.31-07-2016న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీమతి యమ్.అరుణకుమారి, సోషల్‌వర్కరు, కోడ్ నెం.4546 గారికి, గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య.51, తేది.08-05-2015 గల 2015 PRC ప్రాతిపదికగా, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004349/SP/P-2/2016-17, తేది.31-08-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు, సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,910/-లు చొప్పున ది.01-08-2016 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.6,99,407/-లు ఒకే మొత్తముగాను,

3) శ్రీమతి యమ్.అరుణకుమారి గారి భర్త అయిన శ్రీ కె.ప్రసాద్ గారు, శ్రీమతి యమ్.అరుణకుమారి గారు పదవీ విరమణ పొందు నాటికే మరణించినట్లుగా తన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలందు స్వయముగా ధృవీకరించినందున మరియు 25 సంవత్సరములలోపు గల / కుటుంబ పింఛనును పొందుటకు అర్హత గల సంతానము ఎవ్వరూ లేనందున కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అవకాశం / వీలు లేదు.

4) గతములో శ్రీమతి యమ్.అరుణకుమారి, సోషల్ వర్కరు గారు ది.31-07-2014న అప్పటికి అమలులో ఉన్న 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరం, జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004349/SP/P-2/906/2014-15, dt.02-09-2014 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం

నెం.67, తేది.19-09-2014, మరియు జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.719/P-2/2015-16, తేది.05-06-2015 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.22/169, తేది.18-08-2015 ల ప్రకారం నెలవారీ పింఛనును సెప్టెంబరు-2014 నుండి ఆగష్టు-2015 వరకు 12 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.1,85,265/-లు మరియు D.R. అరియరు బిల్లు రూ.1,796/-లు వెరశి చెల్లించబడిన **పింఛను లాభముల మొత్తము రూ.1,87,061/-లు మాత్రమే.**

**మరి ఏ ఇతర పింఛను లాభములను అనగా గ్రాట్యూటీ వగైరాలను చెల్లించబడలేదు.**

5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-08-2015గా గల ఉత్తర్వుల నందు విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరి ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని, 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వయోపరిమితికి పెంపుదల చేసిన కారణముగా శ్రీమతి యమ్.అరుణకుమారి, సోషల్ వర్కరు గారు ది.01-09-2015న తిరిగి విధులలోనికి Rc.C24-141684/2015, తేది.22-09-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. <u>వారికి, 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.</u>

6) ఆ తదుపరి ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన Memo No.146561/ D1/2016, తేది.04-07-2016 ప్రకారం 58 సంవత్సరాల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి ది.31-08-2015 వరకు గల పీరియడుకు, వారికి అర్హత గల శలవుగా మంజూరు చేయబడినది. <u>బిల్లు నెం.8815/3/2017, తేది.17-03-2017.</u>

7) ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏక కాలంలో ఒకే వ్యక్తికి ఒకే పదవికి సంబంధించి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను రెండింటినీ చెల్లించబడవు. ఇందు ఏదో ఒకటి మాత్రమే చెల్లించబడును.

8) కావున, పై తెలిపిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరియు శ్రీమతి యమ్.అరుణకుమారి, సోషల్ వర్కరు గారు ది.27-07-2017న సమర్పించిన స్వయం ధృవీకరణ పత్రముల ప్రకారం వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భములో మంజూరు చేయబడి, చెల్లించబడిన పింఛను లాభముల మొత్తము రూ.1,87,061/-లు మాత్రమేను 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా, పదవీ విరమణ చేసిన సందర్భముగా మంజూరు చేయబడు పింఛను లాభముల నుండి మినహాయింపు చెయ్యబడి, మిగిలిన మొత్తమును చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి యమ్.అరుణకుమారి, రిటైర్డు సోషల్ వర్కరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-118111/2017 -- E.No.158497/2017)

16/309- ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యమ్. ఐసాక్ (M.Isaac), జూనియర్ అసిస్టెంటు, కోడ్ నెం.4097 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004760/SP/P-2/2017-18, తేది.31-08-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు

చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,284/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,53,058/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,284/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.14-07-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.15-07-2022 నుండి నెలకు రూ.11,748/-లు చొప్పున శ్రీ యమ్.ఐసాక్, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారి భార్య అయిన శ్రీమతి యమ్.రిబక (M.Rebaca) గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యమ్.ఐసాక్, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-113356/2017 -- E.No.1573536/2017)

17/310- ది.08-03-2017న మరణించిన శ్రీ పి.వెంకట రమణ, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు, కోడ్ నెం.4243 గారి భార్య అయిన శ్రీమతి పి.నూకరత్నంకు కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును, మరియు వారి ఇద్దరు కుమారులకు మరణ పారితోషికము నందు 2వ మరియు 3వ భాగములను జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి మూడు లేఖల నెం.SA.No.MC/004761/FP/P-2/2017-18, తేది.31-08-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా 2015 PRC ప్రాతిపదికన మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున ది.09-03-2017 నుండి,
2) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున శ్రీ పి.వెంకటరమణ, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారు మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.09-03-2017 నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.07-03-2025 వరకు ఆ తదుపరి ది.08-03-2025 నుండి సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.10,251/-లు చొప్పున శ్రీమతి పి.నూకరత్నం గారికి చెల్లించబడును.
3) (A) మరణ పారితోషికము నందు 1వ భాగమును ది.08-03-2017న మరణించిన శ్రీ పి.వెంకటరమణ గారి భార్య అయిన శ్రీమతి పి.నూకరత్నంకు రూ.1,75,227/-లు ఒకే మొత్తముగాను,
   మరియు లేటు శ్రీ పి.వెంకటరమణ, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారి ఇద్దరు కుమారులకు,
   (B) శ్రీ పి.వెంకట అప్పారావుకు మరణ పారితోషికము నందు 2వ భాగము రూ.1,75,227/-లు ఒకే మొత్తముగాను,
   (C) శ్రీ పి.తేజప్రదీప్‌కు మరణ పారితోషికము నందు 3వ భాగము రూ.1,75,227/-లు ఒకే మొత్తముగాను,
   (ముగ్గురికీ సిఫార్సు చేయబడిన మరణ పారితోషికము మొత్తము రూ.5,25,681/-లు)

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీ పి.వెంకటరమణ, మరణించిన రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారి భార్యకు మరియు వారి ఇద్దరు కుమారులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-125967/2017 -- E.No.169316/2017)

18/311- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.28-08-2017 నుండి ది.03-09-2017 వరకు, ది.04-09-2017 నుండి ది.10-09-2017 వరకు, ది.11-09-2017 నుండి ది.17-09-2017 వరకు మరియు ది.18-09-2017 నుండి ది.24-09-2017వ తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.07-10-2017 శనివారం సాయంత్రం గం.04.30 ని.లకు జరుగు**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

19/312 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు)** వైపు **22 షాపులతో** నూతనముగా నిర్మించబోవు కాంప్లెక్సు నందు ఒక్కొక్క షాపు విస్తీర్ణము 216 చదరపు అడుగులతో నిర్మించి మూడు సంవత్సరముల కాలమునకు G.O.Ms.No.21 MA & UD Department, dt.18-01-2013 ప్రకారము లీజుకు కేటాయించుటకు ది.07-08-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.24-08-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

**గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు) కాంప్లెక్సు** నందలి 17 షాపులకు టెండరు కం బహిరంగ వేలములో పాల్గొన్న హెచ్చు టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది. (టెండరుదారుల పూర్తి వివరములు జతపరచబడిన Annexure లో తెలియజేయటమైనది.)

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 1 | యస్.నటరాజ్ శేఖర్ | 375000 | 380000 | **1500000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | 2 | యస్.నటరాజ్ శేఖర్ | 375000 | 380000 | **1700000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 3 | 3 | T.V.రమణ రెడ్డి | 375000 | **1234569** | 1000000 | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 4 | 4 | జి.వెంకట రమణ | 375000 | 1234569 | **1470000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 5 | 5 | జి.వెంకట రమణ | 375000 | 1234569 | **1600000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 6 | 6 (SC) | యస్.వెంకటేశ్వర రావు | 375000 | **1260000** | 1000000 | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 7 | 7 | జె.శ్రీనివాసరావు & యం.మధుసుధనరావు | 375000 | 700000 | **1750000** | 93800 | హెచ్చు టెండరుదారుడు |
| 8 | 8 | ఎ.శివ శంకర్ | 375000 | 801000 | **1810000** | 94000 | హెచ్చు టెండరుదారుడు |
| 9 | 9 | పి.జానక స్వరూప | 375000 | 500000 | **1910000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 10 | 10 | కె.కృష్ణ ప్రసాద్ | 375000 | 720000 | **2210000** | 95000 | హెచ్చు టెండరుదారుడు |
| 11 | 11 | యన్.నరసింహమూర్తి | 375000 | 1234569 | **2400000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 12 | 12 (SC) | వి.కిరణ్ కుమార్ | 375000 | **400000** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 13 | 14 | వి.వి.వి.శ్రీధర్ | 375000 | 400000 | **520000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 14 | 15 (ST) | జి.లాల్ సింగ్ | 375000 | 378999 | **405000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 15 | 16 | కె.రాజేంద్ర ప్రసాద్ | 375000 | **423309** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 16 | 17 | టి.సైమన్ | 375000 | 710000 | **800000** | 94000 | హెచ్చు టెండరుదారుడు |
| 17 | 18 (SC) | టి.సైమన్ | 375000 | 610000 | **770000** | 94000 | సింగిల్ టెండరుదారుడు |

పైన తెలియజేయబడిన షాపులకు టెండరు కం బహిరంగ వేలములో టెండరుదారులు గుడ్‌విల్ హెచ్చు మొత్తములో ఆఫరు చేసియున్నందున, వారియొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసిన తదుపరి **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు) కాంప్లెక్సు** నందలి పైన తెలిపిన జనరల్ కేటగిరి షాపులకు నెలసరి అద్దె రూ.4,950/-లను, రిజర్వ్‌డ్ కేటగిరి షాపులకు రూ.540/-లను అమలులో ఉన్న GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3 -136205/2017)

20/313 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (ఉత్తరము) కాంప్లెక్సు** నందు 144 చదరపు అడుగుల విస్తీర్ణము గల **16 షాపులను** మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు ది.07-08-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.24-08-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

**గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (ఉత్తరము) కాంప్లెక్సు** నందలి 14 షాపులకు టెండరు కం బహిరంగ వేలములో పాల్గొన్న హెచ్చు టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది (టెండరుదారుల పూర్తి వివరములు జతపరచబడిన Annexure లో తెలియజేయటమైనది).

| **వ. నెం.** | **షాపు నెం.** | **టెండరుదారుని పేరు** | **ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ.** | **సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ.** | **బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ.** | **చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ.** | **రిమార్కులు** |
|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** |
| 1 | 1 | శ్యామల వెంకట రెడ్డి | 375000 | 800199 | **920000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | 2 | శ్యామల నాగార్జున | 375000 | 700299 | **1150000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 3 | 3 | సిహెచ్.శ్రీనివాసరెడ్డి | 375000 | 800000 | **1030000** | 95000 | హెచ్చు టెండరుదారుడు |
| 4 | 4 | టి.నరేష్‌కుమార్ | 375000 | 915000 | **1300000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 5 | 5 | సుధీర్ షా | 375000 | 825000 | **1400000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 6 | 6 (SC) | ఆర్.జగదీష్ కుమార్ | 375000 | 540009 | **1210000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 7 | 7 | జె.అయ్యప్ప & యం.మధుసూధనరావు | 375000 | **700000** | 540000 | 93800 | హెచ్చు టెండరుదారుడు |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 8 | 8 | పి.నాగేశ్వర రావు | 375000 | **555999** | 530000 | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 9 | 9 | డి.సుకుమార్ | 375000 | **450000** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 10 | 10 | డి.సుకుమార్ | 375000 | **450000** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 11 | 12 (SC) | పి.అరుణ | 375000 | **710000** | 620000 | 94000 | హెచ్చు టెండరుదారుడు |
| 12 | 13 | పి.భాను | 375000 | **805000** | -- | 94000 | సింగిల్ టెండరుదారుడు |
| 13 | 15 (ST) | బి.లలితా దేవి | 375000 | **378999** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 14 | 16 | జి.అనిల్ కుమార్ | 375000 | **375000** | -- | 93750 | సింగిల్ టెండరుదారుడు |

పైన తెలియజేయబడిన షాపులకు టెండరు కం బహిరంగ వేలములో టెండరుదారులు గుడ్‌విల్ హెచ్చు మొత్తములో ఆఫరు చేసియున్నందున, వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసిన తదుపరి **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (ఉత్తరము) కాంప్లెక్సు** నందలి పైన తెలిపిన జనరల్ కేటగిరి షాపులకు నెలసరి అద్దె రూ.3,713/-లను, రిజర్వ్‌డ్ కేటగిరి షాపులకు రూ.360/-లను అమలులో ఉన్న GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3 -136206/2017)

21/314 - ది.31-05-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ బండి సాంబశివరావు, అకౌంటెంటు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004703/SP/P2/2017-18, తేది.22-09-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.12,39,129/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.31,505/-ల నుండి నెలకు రూ.12,602/-లు చొప్పున మినహాయింపు చేసి మిగిలిన రూ.18,903/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ బండి సాంబశివరావు, రిటైర్డు అకౌంటెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-125487/2017) ; (E.No.195885/2017)

22/315 - ది.30-09-2016న స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీ కె.పి.కె.సంధ్య, సూపరింటెండెంటు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004680/SP/P2/2017-18, తేది.22-09-2017 నందు ఈ దిగువ

తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.11,12,286/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.28,282/-ల నుండి నెలకు రూ.11,312/-లు చొప్పున మినహాయింపు చేసి మిగిలిన రూ.16,970/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ కె.పి.కె.సంధ్య, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సూపరింటెండెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-114486/2017) ; (E.No.195920/2017)

23/316 - ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ జి.దుర్గారావు, క్లీనరు, కోడ్ నెం.1501 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.MC / 004772 / SP / P-2 / 2017-18, తేది: 22-09-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా, పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.01-07-2022 నుండి నెలకు రూ.11,439/-లు చొప్పున శ్రీ జి.దుర్గారావు, రిటైర్డు క్లీనరు గారి భార్య అయిన శ్రీమతి జి.పుష్ప గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ జి.దుర్గారావు, రిటైర్డు క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.C11-109061/2017) ; (E.No.191924/2017)

24/317 - ది.30-06-2016న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ కె.నారాయణ, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.MC/004597/SP/P2/2017-18, తేది.22-09-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.7,29,594/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.18,550/-ల నుండి నెలకు రూ.7,420/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.11,130/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ కె.నారాయణ, రిటైర్డు రోడ్ గ్యాంగ్ మజ్దూరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-144100/2017) ; (E.No.195939/2017)

